క్లుప్తంగా

## అక్రమంగా వెంచర్.. నిర్వాహకుడికి నోటీసు

దుగ్గొండి: మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు సమీపంలో అక్రమంగా వెంచర్ ఏర్పాటు చేసిన నిర్వాహకుడికి నోటీసు జారీ చేసినట్లు పంచాయతీ కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ నుంచి అనుమతి తీసుకోకుండానే వెంచర్ ఏర్పాటు చేసిన క్రమంలో హద్దులు రాళ్లు ఏర్పాటు చేయడాన్ని అడ్డుకున్నట్లు పేర్కొన్నారు.

## రిజర్వాయర్ నుంచి అక్రమంగా నీటి తరలింపు..?

పర్వతగిరి : మండల కేంద్రంలోని పెద్ద చెరువు రిజర్వాయర్ నుంచి గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి అక్రమంగా నీటిని తరలించినట్లు తెలుస్తోంది. సుమారు 0.5 టీఎంసీల నీటిని తరలినట్లు రైతులు చెప్పారు. చేపలు పట్టే వారే తరలించి ఉంటారని రైతులు అనుమానం వ్యక్తం చేశారు. యాసంగికి సాగునీటికి ఇబ్బంది అవుతున్న నేపథ్యంలో నీటిని అక్రమంగా తరలించడంపై రైతుల్లో ఆందోళన వ్యక్తమౌతోంది.

## ప్రొక్లెయినర్ సీజ్

వర్ధన్నపేట : మండలంలోని ల్యాబర్తి గ్రామ శివారులోని ఆకేరు వాగులో అక్రమంగా ఇసుకను తోడుతున్న ప్రొక్లెయినర్‌ను సీజ్ చేసి ల్యాబర్తికి చెందిన బొల్లం రాజేశ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఇసుకను అక్రమంగా తోడుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు వెళ్లి పరిశీలించినట్లు ఆయన చెప్పారు. అనుమతి లేకుండా ఇసుకను తోడడం, రవాణా చేయడం నేరమని ఎస్సై స్పష్టం చేశారు.

## నేడు విద్యుత్ పరఫరాకు అంతరాయం

నెక్కొండ: మండలంలోని పలు గ్రామాల్లో నేడు (మంగళవారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆ శాఖ నర్సంపేట డీఈ (ఆపరేషన్) సదానందం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెక్కొండ 132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌తోపాటు దాని పరిధిలోని నెక్కొండ, పత్తిపాక, రెడ్లవాడ, అలంకానిపేట, నాగారం సబ్ స్టేషన్లలో మెయింటెనెన్స్ పనులు జరుగుతాయని పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని వివరించారు. ఆయా గ్రామాల రైతులు, ప్రజలు సహకరించాలని కోరారు.

## వాటర్ ప్లాంట్ కమిటీ ఎన్నిక

దుగ్గొండి: మండలంలోని నాచినపల్లి గ్రామంలో బాలవికాస మినరల్ వాటర్ ప్లాంట్ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా కన్నెబోయిన చంద్రమౌళి, ఉపాధ్యక్షుడుగా బండారి ఉప్పలయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎరెల్లి కిరణ్, సహాయ కార్యదర్శిగా కందకట్ల రఘుపతి, కోశాధికారిగా గుడిపెల్లి మోహన్ రెడ్డి, సభ్యులుగా బొమ్మినేని నర్సింహారెడ్డి, పెండెం తిరుపతయ్య, వడ్డెపల్లి కిరణ్, నల్ల దేవేందర్‌రెడ్డి, శ్రీరామోజు లక్ష్మీనారాయణ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సర్పంచ్ పెండ్యాల మమత, ఉపసర్పంచ్ జంగ రాజిరెడ్డి, వాటర్ ప్లాంట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు కృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షుడు అందృ రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం



పర్వతగిరి : మండలంలోని పర్వతగిరి గ్రామానికి చెందిన అర్షం ఆనందం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి అదే గ్రామానికి చెందిన టుగెదర్ నెస్ గ్రూప్ సభ్యులు సోమవారం రూ.10 వేల సాయం అందజేశారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు బొట్ల సుధాకర్, బొట్ల రాజు, జిల్లా శ్రీను, బొట్ల మధు, బొట్ల యాకూబ్, పసుల రమేష్, బొట్ల భాస్కర్, కొయ్యల కుమార్, జిల్లా అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## స్వయం పాలన దినోత్సవం

తొర్రూరు రూరల్: మండలంలోని అరిపిరాల గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు రవి, సుధాకరాచారి, మధుకర్, రాజేశ్వర్, కుమార్, సంపత్‌కుమార్, శంకర్, ప్రకాష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బోర్‌వెల్ ప్రారంభం

గంగారం : మండలంలోని కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయ (కేజీబీవీ)లో ఎంపీపీ నిధుల నుంచి మంజూరైన బోర్‌వెల్‌ను యూత్ కాంగ్రెస్ నాయకుడు ధనసరి సూర్య సోమవారం ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు వసతులి కల్పించేలా బోర్‌వెల్ ప్రారంభించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ సరోజన, జెడ్పీటీసీ, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఊరూరా జైశ్రీరామ్



పర్వతగిరి : వేణుగోపాలస్వామి ఆలయంలో..



నర్సంపేట : పట్టణంలోని రామాలయం నుంచి సీతారాముల విగ్రహాలను తీసుకొస్తున్న భక్తులు



రాయపర్తి : ప్రత్యేక పూజలు చేస్తున్న గ్రామస్తులు



చెన్నారావుపేట : అమీనాబాద్‌లో..



వర్ధన్నపేట : బైక్ యాత్ర నిర్వహిస్తున్న భక్తులు



దుగ్గొండి: హోమం చేస్తున్న అర్చకులు, భక్తులు



ఖానాపురం : రంగాపురంలో అన్నదానం

నర్సంపేట : నర్సంపేట పట్టణం జైశ్రీరామ్ నినాదాలతో మంగళవారం హోరెత్తింది. అయోధ్యలో రామ్‌లల్లా ప్రతిష్ఠాపన సందర్భంగా స్థానిక రామాలయం, శ్రీవెంకటేశ్వరస్వామి గుడి, శివాంజనేయస్వామి, శ్రీవేణుగోపాలవేంకటేశ్వరస్వామి, అయ్యప్ప ఆలయాల్లో పురోహితులు పంచామృత అభిషేకాలు, విగ్రహాలకు నూతన వస్త్ర అలంకరణ, అర్చనలు, మంగళహారతులతో పూజలు నిర్వహించారు. ఆలయాల్లో అన్నదానం చేశారు.

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని శ్రీరామాలయాలు, హనుమాన్ ఆలయాలు, గ్రామ దేవతల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రోత్సవాల నడుమ ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

వర్ధన్నపేట: వర్ధన్నపేటలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో బీజేపీ అనుబంధ దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ పూజలు చేశారు. తొలుత ఇల్లంద శివారులోని శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయం నుంచి జైశ్రీరాం నినాదాలతో కూడిన కాషాయ జెండాలను ద్విచక్ర వాహనాలకు ఏర్పాటు చేసుకుని వర్ధన్నపేటలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. వర్ధన్నపేట బస్టాండ్ నుంచి పట్టణంలోని పుర వీధుల మీదుగా శోభాయాత్ర, సైకిల్ యాత్ర చేపట్టారు.

పర్వతగిరి : మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణం నిర్వహించారు. ఆలయంలో అభిషేకాలు, అర్చనలు, మంగళహారతులతో పూజలు నిర్వహించారు. చింతనెక్కొండలోని సీతారాముల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహాఅన్నదానం ఏర్పాటు చేశారు.

ఖానాపురం : మండలంలోని ఖానాపురం, బుధరావుపేట, ధర్మరావుపేట, రంగాపురం, తదితర గ్రామాల్లోని ఆలయాల్లో పూజలు నిర్వహించారు. అయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఆలయాల వద్ద ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేసి అయోధ్యలో జరిగిన రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని భక్తులు వీక్షించారు. బుధరావుపేటలో శోభాయాత్ర నిర్వహించారు. ఖానాపురం, ధర్మరావుపేట, బుధరావుపేట, రంగాపురం గ్రామాల్లో అన్నదానం చేశారు.

దుగ్గొండి: మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు వేడుక నిర్వహించారు. నాచినపల్లి రామాలయం, కేశవాపురం వెంకటేశ్వరస్వామి, తిమ్మంపేట లక్ష్మీనర్సింహాస్వామి, మల్లంపల్లి శివరామాంజనేయస్వామి, ముద్దునూరు హనుమాన్ ఆలయాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి భజన చేశారు. వెంకటాపురంలో ఆంజనేయస్వామి ఆలయం వద్ద హోమం నిర్వహించి అన్నదానం చేశారు. ముస్లిం సోదరుడు జమాలుద్దీన్ మిఠాయిలు అందించారు. శోభాయాత్ర నిర్వహించారు.

నెక్కొండ : స్థానిక రామలింగేశ్వరాలయంలో ఉదయం గోమాత పూజతో కార్యక్రమాలు ప్రారంభమై శ్రీరామ హవనం, పూర్ణాహుతి నిర్వహించారు. కార్యక్రమాల్లో అర్చకులు బీవీఎస్ శాస్త్రీ, శ్రావణ్‌శాస్త్రీ, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండలంలో శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ సంచాలన ఆధ్వర్యంలో గ్రామాల్లోని ఆలయాల్లో శ్రీరామ శాంతి హోమం, గణపతి హోమం తదితర పూజలు నిర్వహించారు. కేజీబీవీ, ప్రభుత్వ హైస్కూల్, శ్రీవిద్యానికేతన్ హైస్కూళ్లలో ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు అయోధ్య విగ్రహ ప్రతిష్ఠాపనను తిలకించారు.

చెన్నారావుపేట: మండలంలోని అన్ని గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయాన్ని జల్లి గ్రామానికి చెందిన మహ్మద్ సుభాన్ భార్యపిల్లలతో కలిసి దర్శించుకున్నారు. ఆలయంలో పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

రాయపర్తి : మండలంలోని ఆలయాల్లో భక్తులు, ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇళ్ల ముందు మహిళలు ముగ్గులు వేసి అలంకరించారు. రాయపర్తిలోని రామాలయంలో ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేసి అయోధ్య ఘట్టాన్ని వీక్షించారు.



నెక్కొండ : హోమం చేస్తున్న సర్పంచ్, భక్తులు



నర్సంపేట రూరల్ : గ్రామ దేవత వద్ద..



నల్లబెల్లి: హోమం చేస్తున్న భక్తులు

# ప్రజల సుఖసంతోషాలే ధ్యేయం



చెన్నారావుపేట : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి



దుగ్గొండి: మోకుదెబ్బ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న రమేశ్, నాయకులు

● జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

చెన్నారావుపేట: ప్రజల సుఖసంతోషాలే తమ ధ్యేయమని వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి ఆమె చేపట్టిన పాదయాత్ర మండలంలోని మగ్దుంపురం, పాత మగ్దుంపురం మీదుగా చెన్నారావుపేటకు సోమవారం చేరుకుంది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆమెకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయం వద్ద టీయూటీఎఫ్ క్యాలెండర్‌ను చైర్‌పర్సన్ ఆవిష్కరించి మాట్లాడారు. పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు జెడ్పీ చైర్‌పర్సన్‌ను సన్మానించారు.

**మోకుదెబ్బ క్యాలెండర్ ఆవిష్కరణ**

దుగ్గొండి : మండలంలోని గిర్నిబావి గ్రామంలో గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేశ్ సోమవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. గౌడ సొసైటీలను అభివృద్ధి చేయాలని, గీత కార్మికులను ఆదుకోవడానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చొరవ చూపాలని, గౌడ సంఘానికి ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గోడిశాల సదానందం, వేముల వెంకటేశ్వర్లు, రంగు వెంకటేశ్వర్లు, గొపగాని వెంకట్, నాగపురి మదు, రంగు మొగిలి, నవీన్, నర్సయ్య, శివ, కిరణ్, కర్ణాకర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

**గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం..**

పర్వతగిరి : తెలంగాణ గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై వీరభద్రరావు సోమవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. గొర్రెల కాపర్లు చైతన్యవంతం కావాలని ఆకాంక్షించారు. గొల్లకురుమలు, గొర్రెల, మేకల పెంపకందార్లు వృత్తిలోనే కాకుండా సామాజిక రంగాల్లోనూ ముందుండాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, జిల్లా సహాయ కార్యదర్శి చందు మల్లేశ్ యాదవ్, నాయకులు బండి సాయిలు, కత్తుల శ్రీశైలం, కుంట రాంబాబు, నాగుల రాంబాబు, కుంట రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యాకూబ్, వడ్డే కుమారస్వామి పాల్గొన్నారు.

నెక్కొండ : ఏఐటీయూసీ డైరీని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ హతీరాంనాయక్ సోమవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. సంఘం కార్మికుల హక్కుల కోసం పాటుపడడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై షేక్ జానీపాషా, సంఘం జిల్లా అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు, పెయింటర్స్ యూనియన్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈదునూరి అనిల్, మైదం రాజు, నాయకులు మైదం యాకయ్య, దబ్బెట వీరయ్య, కందిక రాజు, వెంకన్న పాల్గొన్నారు.



నెక్కొండ : డైరీని ఆవిష్కరిస్తున్న సీఐ, తదితరులు



పర్వతగిరి : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్సై

# గుడుంబా స్థావరాలపై దాడులు

సాక్షి ఎఫెక్ట్..

సంగెం : మండలంలోని పలు తండాల్లో పోలీస్, ఎక్సైజ్ శాఖలు సంయుక్తంగా సోమవారం దాడులు నిర్వహించాయి. మండలంలో గుడుంబా బాధిత కుటుంబాల బాధలను కళ్లకు కట్టేలా 'సాక్షి'లో 'పల్లెల్లో గుప్పుమంటున్న గుడుంబా' శీర్షికన సోమవారం ప్రచురితమైన ప్రత్యేక కథనానికి పోలీస్, ఎక్సైజ్ శాఖల అధికారులు స్పందించారు. మండలంలో మంగళవారం ఏకాలంలో పలు చోట్ల దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్గూర్ స్టేషన్ పరిధిలోని చిలకమ్మతండాలో గుగులోతు కవిత వద్ద 40 లీటర్ల బెల్లం పానకాన్ని, సామగ్రిని ధ్వంసం చేయడంతోపాటు 5 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం.భరత్ తెలిపారు.



బెల్లం పానకాన్ని ధ్వంసం చేస్తున్న పోలీసులు

నర్సానగర్‌లో పాల్త్య స్వరూప, గుగులోత్ భద్రమ్మ నుంచి 200 లీటర్ల బెల్లం పానకాన్ని, సామగ్రిని ధ్వంసం చేసి 20 కేజీల బెల్లం, 5 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ స్వరూప చెప్పారు.

# విద్యార్థుల ఉన్నతే ధ్యేయంగా బోధించాలి

● నోడల్ ఆఫీసర్ సుజన్‌తేజ

రాయపర్తి : విద్యార్థుల ఉన్నతే ధ్యేయంగా ఉపాధ్యాయులు పాఠ్యాంశాలు బోధించాలని నోడల్ ఆఫీసర్ సుమన్ తేజ తెలిపారు. మండలంలోని కొండూరు, కేశవాపురం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను సోమవారం ఆయన సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి తనిఖీ చేశారు. విద్యార్థుల అధ్యయనా సామర్థ్యాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడంతోపాటు అన్ని రంగాల్లో నైపుణ్యం సాధించేలా కృషి చేయాలని చెప్పారు. కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నోడల్ ఆఫీసర్ సుమన్ తేజ

## ఉచిత వైద్యశిబిరం



గీసుకొండ : మండలంలోని ఊకల్ హవేలీ గ్రామంలో సన్‌లైఫ్ ఆస్పత్రి యాజమాన్యం సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించింది. గ్రామస్తులకు డాక్టర్ అనంతుల అన్వేశ్ షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. సరైన ఆహార నియమాలు పాటించడం ద్వారా షుగర్ వ్యాధికి దూరంగా ఉండొచ్చని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మొగసాని నాగదేవత, సంపత్, ఎంపీటీసీ వీరారావు, వీపీ పల్లెపాటి నర్సింగరావు, ఆర్ఎంపీలు రాజిరెడ్డి, కృష్ణమూర్తి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు సముచిత స్థానం

సంగెం: మహిళా సంఘాలకు ప్రభుత్వం సముచిత స్థానం కల్పిస్తోందని ఎంపీపీ కళావతి తెలిపారు. మండలంలోని కుంటపల్లిలోని పాత గ్రామ పంచాయతీ భవనాన్ని గ్రామంలోని మహిళ సంఘాలకు కేటాయించగా సోమవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. నూతన పంచాయతీ భవనాన్ని ప్రభుత్వ పాఠశాల ఆవరణలోని ఖాళీ స్థలంలో నిర్మించిన క్రమంలో పాత గ్రామ పంచాయతీ భవనాన్ని గ్రామంలోని స్వామి వివేకానంద, అయ్యప్పస్వామి గ్రామైక్య సంఘాలకు కేటాయించేలా గ్రామ సభలో తీర్మానించినట్లు తెలిపారు. ఈ క్రమంలో భవనాన్ని ప్రారంభించామని చెప్పారు. మహిళలు భవనాన్ని వినియోగించుకుని ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందితే సమాజం పురోగతి సాధిస్తుందని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు అవగాహన పెంచుకుని చైతన్యవంతులై ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను ఉపయోగించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కిషన్, వార్డు సభ్యులు సంధ్యారాణి, సాంబరాజు, రమేశ్, భాగ్యలక్ష్మి, నాయకులు నాగయ్య, లింగయ్య, మొగిలి, నర్సయ్య, రాజమల్లు, మల్లయ్య, కొమురుమల్లు, పంచాయతీ కార్యదర్శి వాజీద్, మహిళ సంఘం అధ్యక్షురాలు అరుణ, రమాదేవి, వీఓఏలు సువర్ణ, మాధవి తదితరులు పాల్గొన్నారు.



భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ కళావతి

# గౌరవ వేతనం ఇప్పించాలని వినతి



నర్సంపేట : ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న సంఘం అధ్యక్షురాలు పుష్పలత ఇతరులు



నర్సంపేట రూరల్ : నాయబ్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నర్సంపేట : పశుమిత్రలకు గౌరవ వేతనం ఇప్పించాలని కోరుతూ పశుమిత్ర సంఘం అధ్యక్షురాలు దూపటి పుష్పలత ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. తొలుత ఎమ్మెల్యేను వారు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించి సమస్యలు వివరించారు. ఎనిమిదేళ్లుగా పశువులకు సేవలు అందిస్తున్నా గౌరవ వేతనం అందడం లేదని వాపోయారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షురాలు దూపటి పుష్పలత, శారద, విజయ, అనిత, శిరీశ తదితరులు పాల్గొన్నారు.

**ఏఐకేఎఫ్, ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో..**

నర్సంపేట రూరల్ : రైతులకు రూ.2 లక్షల పంట రుణాల మాఫీ, ఇతర ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరుతూ ఏఐకేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కేశెట్టి సదానందం, ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగాల రాగసుధ ఆధ్వర్యంలో స్థానిక నాయబ్ తహసీల్దార్ రాజుకు కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం సదానందం, రాగసుధ మాట్లాడారు. రైతు భరోసా, క్వింటా వరి ధాన్యానికి రూ.500 బోనస్, పేదలకు ఇల్లు, కౌలు రైతులకు గుర్తింపు, కూలీల కుటుంబాలకు రూ.12 వేల సాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు అనుమాల రమేశ్, సాంబయ్య, బాబు, కుమారస్వామి, బిందు, జయ, కోమలి, సమ్మక్క, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

కొత్తగూడ: విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని కిష్టాపురం గ్రామంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బంగారి సమ్మయ్య-యశోద దంపతులు పని మీద బయటకు వెళ్లారు. ఈ క్రమంలోనే విద్యుత్ సరఫరా రెండు, మూడు సార్లు ట్రిప్ కావడంతో ప్రమాదవశాత్తు ఇంట్లో వైర్లు అంటుకుని ఇంటికి నిప్పు అంటుకుంది. దీంతో ఇంట్లో ఉన్న సామగ్రి పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది. ఈ క్రమంలో తమకు సుమారు రూ.4లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధిత దంపతులు విలపిస్తూ తెలిపారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## 'యాత్రను అడ్డుకోవడం సిగ్గుచేటు'

తొర్రూరు: అసోంలో ఏఐసీసీ నేత రాహుల్‌గాంధీ చేపట్టిన జోడో యాత్రను అడ్డుకునేందుకు బీజేపీ నాయకులు యత్నించడం సిగ్గుచేటని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అన్నారు. అసోంలోని ఆలయాన్ని సందర్శించేందుకు వెళ్లిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని అడ్డుకోవడాన్ని నిరసిస్తూ సోమవారం రాత్రి డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు నిరసన చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు చిత్తలూరి శ్రీనివాస్, మేకల కుమార్, నర్కుటి గజానంద్, తూనం రోజా, పింగిళి ఉష తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram finance limited KAZIPET branch. I issue the following notice to general public My Client intends to grant loan to MD. NAZEERUDDIN, S/o. Mahaboob Ali & MD. AZARUDDIN, S/o. Mahaboob Ali resident of H.No. 3-34/1, Venkatapur, Bus Stand, Inavolu, Warangal by keeping the below mentioned property as security by way of registered mortgage. As such if any one have any claims charges, mortgage, sale agreement court, attachments, court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 05 days from the date of the notice, otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

The Existing R.C.C. Roof House with open Place Property Bearing G.P.H.No. 3-43, situated at Venkatapur Village and within the Grampanchayath Board Venkatapur, Inavolu mandal, Warangal District (Urban), admeasuring to an extent of 350.00 Sq. yards (or) 292.63 sq.mts and within the Registration District Warangal and it is in the Jurisdication of Joint Sub Register Office, Warangal (Fort) and the following boundaries: BOUNDARIES: East: House of Y.Markandeya, West: 11'-0" Wide Road, North: R&B Road, South: House of Konkala Veera Reddy.

Sd/- NALLELLA SURENDER, B.A.LL.B
Advocate
Flat No. 301, H.No. 1-8-489, Haritha Residency, Bala Samudram, HNK Dist. Wgl. TS. Cell: 9849365117

# చెంచు జాతుల జీవనంపై అధ్యయనం

పెద్దవంగర: చెంచు జాతుల జీవన స్థితిగతులపై మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయుడు అధ్యయనం చేశారు. పాఠశాల్లో హిందీ బోధిస్తున్న షౌకత్ అలీ ఏడో తరగతి పాఠ్యాంశంలో భాగంగా సోమవారం భిక్షాటన చేసుకునేందుకు పెద్దవంగరకు వచ్చిన చెంచుల వద్దకు విద్యార్థులతో కలిసి క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు.చెంచుల జీవన విధానం, కట్టుబాట్లు, ఆహారపు అలవాట్లు గురించి వారిని అడిగి విద్యార్థులకు వివరించారు. విభిన్న జాతులు, అనేక కులాలు, శ్రేణులు, సామాజిక నేపథ్యాలు, సాంస్కృతిక విషయాలను అధ్యయనం చేసి విద్యార్థులకు తెలియజేస్తున్నట్లు ఉపాధ్యాయుడు పేర్కొన్నాడు. భిక్షాటనే మా ప్రధాన వృత్తి అని మాతరంతో వృత్తికి స్వస్తి చెబుతున్నామని, తమ పిల్లలు విద్యలో రాణిస్తున్నారని చెంచు కుటుంబ సభ్యులు రాములు, గోపాల్ తెలిపారు.

## వేం నరేందర్‌రెడ్డిని కలిసిన నాయకులు



గూడూరు/పెద్దవంగర: జిల్లాకు చెందిన రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్షుడు వేం నరేందర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా నియమితులైనందున గూడూరు పీఏసీఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకుడు ఎండి.యాకూపాష, వేం శ్రీనివాస్‌రెడ్డి, పెద్దవంగర నుంచి మాజీ టీపీసీసీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, తొర్రూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ హనుమాండ్ల నరేందర్ రెడ్డి సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు.